


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :75 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శనివారం 20 డిసెంబర్ 2025

# ఏపీ అభివృద్ధికి చేయూతనివ్వండి..

## -కేంద్ర మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు



-కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
-రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు నిధులు కోరిన సీఎం
-పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి
-పూర్వోదయ, సాస్కీ పథకాల కింద ఏపీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి
-రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరిన చంద్రబాబు

2

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు రాబోయే కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ మేరకు ఆయన పలు విజ్ఞాపన పత్రాలను కేంద్ర మంత్రికి అందజేశారు.
రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రానున్న మూడేళ్లలో రూ.41 వేల కోట్ల ఆర్థిక సహాయం అవసరమని, దీని కోసం వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని చంద్రబాబు కోరారు. అలాగే కరవు పీడిత ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు గోదావరి వరద జలాలను తరలించే పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఆర్థిక చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు.



## ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం: గంటా

-జగన్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారన్న గంటా
-చంద్రబాబుపై ఏకవచన ప్రయోగంపై తీవ్ర
-అభ్యంతరకరమని వ్యాఖ్యలు
-రుషికొండ ప్యాలెస్ ఖర్చుపై జగన్ అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ
-ప్రజాధనం దుర్వినియోగం చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శలు

2

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

-హైదరాబాద్‌లో పీఎస్‌సీ ఛైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము
-నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు
-అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన



## ప్రభాకర్ రావు కస్టడీని పొడిగించిన సుప్రీంకోర్టు

-విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదన్న సిట్
-ఈనెల 25 వరకు కస్టడీకి అనుమతించిన సుప్రీంకోర్టు
-సిట్ నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం

2



## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

-సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



2

## మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

2



### చట్టాన్ని ఉల్లంఘించిన వారిని

# వదిలిపెట్టబోం

- లోకేశ్ హెచ్చరికటీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
-గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
-కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ

చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో 'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. "ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని



ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

## నన్నయ్య వర్సిటీలో రూ.34 కోట్లతో నూతన భవనాల ప్రారంభం

రాజమండ్రిలో పర్యటించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
పభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
ఇన్నోవేషన్ హబ్, అంతర్జాతీయ స్టడీస్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి
ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు



2

# ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

**మహిళల పట్ల సున్నితత్వం అవసరం**

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

**'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర**

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు దృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు.

"త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు. ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే

# నన్నయ్య వర్సిటీలో రూ.34 కోట్లతో నూతన భవనాల ప్రారంభం

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాజమండ్రిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, చారిత్రక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నన్నయ్య వర్సిటీలో నూతన భవనాలుమంత్రి లోకేశ్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. అక్కడ రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంజీరా బ్లాక్ పేరుతో నిర్మించిన పరీక్షల భవనం, గౌతమి బ్లాక్ పేరుతో ఏర్పాటు చేసిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, ఇంద్రావతి బ్లాక్‌గా నామకరణం చేసిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో అభివృద్ధి పనుల పరంపరనన్నయ్య విశ్వవిద్యాలయం కార్యక్రమానికి ముందు మంత్రి లోకేశ్ రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. తొలుత కళాశాల ప్రధాన ద్వారం వద్ద నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ సహకారంతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత 'హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్' సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. వందేమాతరం ఉద్యమంలో కళాశాల పోషించిన చారిత్రక పాత్రకు గుర్తుగా ఏర్పాటు చేసిన 'వందేమాతరం మూవ్‌మెంట్ మెమోరియల్'ను, సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్కును ఆయన ఆవిష్కరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ భవనాన్ని ప్రారంభించి, అంతర్జాతీయ విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు.అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అభివృద్ధిలో ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మంత్రి లోకేశ్ అభినందించారు. రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) నిధులతో రూ.32 లక్షలతో ప్రధాన ద్వారం, పూర్వ విద్యార్థి నున్న తిరుమల రావు, రూసా సహకారంతో రూ.70 లక్షలతో కామర్స్ బ్లాక్, మరో పూర్వ విద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు సహకారంతో రూ.11 లక్షలతో అంతర్జాతీయ స్టడీస్ సెంటర్ నిర్మించినట్లు అధికారులు వివరించారు. హన్స సొల్యూషన్స్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ.1.2 కోట్లతో ఇన్నోవేషన్ హబ్‌ను నిర్మించగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఏఐ-డ్రైవన్ డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై. మేఘా స్వరూప్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామచంద్రరావు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన పై ఉచిత న్యాయ అవగాహన సదస్సు..

బాపట్ల జిల్లా రేపల్లె.. మైనర్ గా ఉన్నప్పుడే బాలికలకు వివాహం చేయడం వలన చదువు ఆగిపోవడం అంతేకాకుండా గర్భం దాల్చడం పలు సమస్యలతో బాల్య వివాహాల వలన నష్టాలు అనేక ఉన్నాయని.. రిటైర్డ్ ఎస్సై మండల పారా లీగల్ వాలంటీర్. చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు .. జిల్లా న్యాయస్థానం వారి ఆదేశాల మేరకు వంద రోజులపాటు నిర్వహించే బాల్య వివాహాలు నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం పట్నంలోని 16 వ వార్డు శ్రీకృష్ణుని మందిరం.వద్ద వార్డు సభ జరిగింది.. రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాలు చేయడమనేది ప్రాథమిక ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు . దీనివలన ఉన్నత పురోగతికి ఎదగలేక పోతారు అన్నారు.. మైనర్లకు బాల్య వివాహం చేయటం అనేది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తుందని మేజర్ అయిన తర్వాతే అనగా 21 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేస్తే ఎలాంటి సమస్యలు చట్టపరంగా ఉండవని గ్రామ ప్రజలకు ఆయన వివరించారు. బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు వయసు నిండిన తర్వాతే వివాహం చేయటం చట్ట ప్రకారం సమంజసం అని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



మండల పారా లీగల్ వాలంటీర్లు సయ్యద్ తాహిర్ అహ్మద్ ఆర్ శ్రీనివాసరావు.. బెల్లంకొండ వెంకటేశ్వరరావు బెల్లంకొండ రాము ఏడుకొండలు సుప్రియ శిరీష గోపి బి సుబ్బయ్య.. వార్డు పెద్దలు పాల్గొన్నారు..

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు . రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే చిదంబరం ను సత్కరించిన రేపల్లె బ్రాంచ్ రెడ్ క్రాస్ ప్రతినిధులు..

రేపల్లె బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు.. అమరావతి రాజధాని రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే చిదంబరం శుక్రవారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయాలను సందర్శించారు.. రెడ్ క్రాస్ రేపల్లె బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య ఆహ్వానం మేరకు మర్యాదపూర్వకంగా చిదంబరాన్ని రెడ్ క్రాస్ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించారు వారి ఆహ్వానాన్ని మన్నించి రేపల్లె బ్రాంచ్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయాలను చిదంబరం సందర్శించి సభ్యులు చేస్తున్న సేవలను అభినందించారు... ముఖ్యంగా తీర ప్రాంతం లో ప్రకృతి వైపరీత్యాలు వరదలు అగ్ని ప్రమాదాలు ఇతర సంఘటనలు జరిగినప్పుడు పేద వర్గాలకు రేపల్లె రెడ్ క్రాస్ సభ్యులు అందిస్తున్న సేవా కార్యక్రమాలు పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.. ఇటీవల ఆకస్మికంగా మరణించిన న్యాయవాది అడుసు మల్లి ప్రభాకర్ రావు రెడ్ క్రాస్ లో సభ్యుడిగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారిని ఆయన మంచి మిత్రుడు అని ఈ సందర్భంగా చిదంబరం అన్నారు.. ఇటీవల రేపల్లె రెడ్ క్రాస్ కు రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చినట్లు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సీనియర్ న్యాయవాది చిదంబరానికి తెలుపగా ఆయన ఎంతో సంతోషించారు.. మరిన్ని సేవా కార్యక్రమాలు పేద వర్గాలకు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా సభ్యులను కోరారు.. రెడ్ క్రాస్ నిర్వహణ తీరుపట్ల ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ వసంత%శీ% వీరరాఘవయ్య.. హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే చిదంబరాన్ని ఘనంగా శాలువాతో బొకేతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు సయ్యద్ కరిముల్లా.. రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ గిరిధర్ మాజీ అధ్యక్షులు పుప్పాల ఐజ్... బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆళ్ల సూరిబాబు పెద్దపల్లి హానో కె.. కృష్ణమోహన్... కే రామారావు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం సీనియర్ న్యాయవాది చిదంబరం రేపల్లె బార్ అసోసియేషన్ ను సందర్శించి న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు.



# ఏపీ అభివృద్ధికి చేయూతనివ్వండి.

**'సాస్కీ'తో ఏపీకి చేయూత**

'పూర్వోదయ', 'సాస్కీ' (%ూూఖ%) పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలవాలని సీఎం కోరారు. పూర్వోదయ పథకం కింద గ్రామీణ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సాస్కీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న యూనిటీ మాల్, గండికోట పర్యాటక ప్రాజెక్టులతో పాటు, కొత్త మౌలిక సదుపాయాల కల్పన కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10,054 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వాలని చంద్రబాబు కోరారు.

# ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం:

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతాననంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు. దేశ రాజకీయాల్లో ఎంతో సీనియరైన, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఏకవచనంతో సంబోధించడం, చంద్రబాబు గారి మాటలు విన్న కలెక్టర్లు తలలు బండకేసి బాదుకోవాలి అంటూ అభ్యంతర వ్యాఖ్యానాలు చేయడం తీవ్ర ఆక్షేపణీయం. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.453 కోట్లు ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడా మొత్తం రూ.240 కోట్లేనని బుకాయించడం ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రూ.7 కోట్ల ఆదాయం వచ్చే టూరిజం భవనాలను వైసీపీ హయాంలో కూలగొట్టారు. ప్రత్యేకంగా తన కుటుంబం కోసం ప్యాలెస్ కట్టుకోవడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రశ్చాతాపం చెందకుండా "రుషికొండ ప్యాలెస్ బ్రహ్మాండమైన భవనం, విశాఖకు తలమానికం.. ప్రత్యేక ఆకర్షణ.." అంటూ గొప్పలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు

# ప్రభాకర్ రావు కస్టడీని పొడిగించిన సుప్రీంకోర్టు

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కస్టడీని సుప్రీంకోర్టు ఈనెల 25 వరకు పొడిగించింది. విచారణకు ఆయన ఏమాత్రం సహకరించడం లేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలతో డిసెంబర్ 12న ప్రభాకర్‌రావు లొంగిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వారం రోజుల పాటు ఆయన్ను విచారించిన సిట్, కస్టోడియల్ రిపోర్టును కోర్టుకు సమర్పించింది. నిందితుడు విచారణలో కీలక సమాచారం ఇవ్వకుండా, దర్యాప్తునకు సహకరించడం లేదని సిట్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు మరోసారి కస్టోడియల్ విచారణ అవసరమని అభ్యర్థించారు.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, సిట్ అభ్యర్థనను అంగీకరించింది. ఈనెల 25 వరకు ప్రభాకర్‌రావును సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది.ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు.ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

# మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఫ్రామీూ) కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1ఇఎవ్' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# టిడిపి యువగళం పాదయాత్రకు రెండేళ్లు

## పేటలో కేక్ కట్ చేసిసంబరాలు చేసుకున్న కూటమి శ్రేణులు









పాయకరావుపేట,(అక్షర విజేత) :రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు,విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు),ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు టౌన్ ప్రెసిడెంట్

యాళ్ల వరహాలు బాబుల ఆధ్వర్యంలో పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం కూటమి పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ సహా రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట నాటక అకాడమీ సభ్యులు పల్లా విలియం కేరి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వర రావు లు కూటమి పార్టీల శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసి అభిమాన పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు),ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు

టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలు బాబు సహా కూటమి నాయకులు టిడిపి అధినేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రెండు వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గత స్మృతులను పార్టీ నేతలు ఒకరికొకరు నెమరు వేసుకున్నారు. మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆపార్టీ శ్రేణులు తమ వాణిని వినిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్మల్లవరపు రమా కుమారి,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస్,ఎంపీటీసీవేములపూడి,సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,మజ్జూరి నారాయణ రావు,నారపురెడ్డి పద్మ,ఆచంట దొర,బొందు కాశీ విశ్వనాధ్, దేవవరపు ఆనంద్,

బత్తిన అచ్చిరాజు,పెద్దిరెడ్డి పండు,దేవాది మంగాదేవి,రాజాన ఆది,దుర్గాప్రసాద్, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,

అభిమానులు పలువురు పాల్గొన్నారు

# సాంకేతిక పరిజ్ఞానంతో సకాలంలో సమస్యల పరిష్కారం: ప్రత్తిపాటి

**- అన్ని శాఖల్ని సాంకేతికతవైపు మళ్లించాలన్నదే ముఖ్యమంత్రి వినూత్న ఆలోచన**

**- రియల్ టైమ్ లో ప్రజల సమస్యలు పరిష్కారమై వారి సంతృప్తి స్థాయి పెరగాలి**

**- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**





చిలకలూరిపేట అక్షర విజేత

కూటమిప్రభుత్వంలో సంక్షేమ పథకాల అందజేతలో అర్హులకు అన్యాయం జరగదని, గత ప్రభుత్వంలా మోసకారీ సంక్షేమంతో ప్రజల్ని దగా చేయడం ఉండదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. ప్రజలు తాము అందించే అర్జీలను కూడా సంబంధిత ప్రభుత్వ విభాగాలకు నేరుగా పంపించేలా మనమిత్ర యాప్ ను వినియోగించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడం వల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల సమస్యల్ని రియల్ టైమ్ లో వేగంగా పరిష్కరించి, వారి సంతృప్తి స్థాయిని పెంచాలన్న లక్ష్యంతో చంద్రబాబు అన్ని శాఖల్ని సాంకేతికత వైపు మళ్లించే దిశగా వినూత్న ఆలోచనలు చేస్తున్నారన్నారు.

**పింఛన్ల కేటాయింపులో కలెక్టర్లకు వెసులుబాటు.. అర్హులకు మేలు**

పింఛన్లకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందుతాయని, అనర్హుల తొలగింపులో మాత్రం ప్రభుత్వం కచ్చితంగా వ్యవహరిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరిగినందునే, కూటమి ప్రభుత్వం వాటి పున:పరిశీలనపై దృష్టి పెట్టిందన్నారు. సామాజిక పింఛన్ల కేటాయింపులో జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం కొంత వెసులుబాటు ఇచ్చిందని, దానివల్ల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కేన్సర్ బాధితులు, దివ్యాంగులకు మేలు జరుగుతుంద న్నారు. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధుల్ని సక్రమంగా అన్నివార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని, కాస్త అటూ ఇటూగా పట్టణవ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజ్ లు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనాపనులు వీలైనంత త్వరగా పూర్తిచేస్తామన్నారు. టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు కల్పన చాలావరకు పూర్తయిందని, ఇళ్లు పొందినవారు విధిగా నివాసముండాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, టీడీపీ నాయకులు కనమర్లపూడి రమేష్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొండపోడు భూ సమస్యలపై ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత:గిరిజనులు సాగు చేసుకుంటున్న కొండపోడు భూముల పట్టాల పంపిణీలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను అభివృద్ధి చేసేందుకు అధికారులు శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏలేశ్వరం, రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్న ఏలేశ్వరం మండలానికి చెందిన మర్రివీడు,జె.అన్నవరం,తూర్పు లక్ష్మీపురం గ్రామాల గిరిజనులు, రాజవొమ్మంగి అరెస్టు అయింది పరిధిలో ఉన్న మెట్టచింత,బాపన్న దొర తదితర గ్రామాల గిరిజనులు ఎదుర్కొంటున్న ఆర్.ఓ.ఎఫ్.ఆర్ (హక్కుల గుర్తింపు) డి పట్టాల సమస్యలపై నిర్వహించిన ప్రజా దర్బారు కు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నౌక్వాల్,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పాల్గొని గిరిజనులు ఎదుర్కొంటున్న కొండపోడు పట్టాల పంపిణీ సమస్యలను, రికార్డులను క్షుణంగా పరిశీలించారు. అనంతరం ప్రజాదర్బార్ లో పాల్గొన్న గిరిజనుల సమస్యలు చెప్పమని అధికారులు కోరారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి తమకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ , డి పట్టాలు మంజూరు చేయాలని గిరిజనులు అధికారులను కోరారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ పట్టాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు, ఎమ్మెల్యేకు విన్నవించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, గిరిజనుల సమస్యలను సాధ్యాసాధ్యాల మేరకు సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పట్టాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. కొండపోడు భూములపై సమగ్ర విచారణలు నిర్వహించి అర్హత ఉన్న గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ , డి పట్టాలు మంజూరు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# పేట అర్బన్ ఎస్సైగా సోమేశ్వరరావు బాధ్యతలు



చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై గా సోమేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై రహంతుల్లా స్థానంలో సోమేశ్వరరావు నియమితులయ్యారు.

# ప్రవీణ్ పాల్ ను సత్కరించిన పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు



ప్రత్తిపాడు ప్రతినిధి , అక్షర విజేత : మండలంలోని తిరుమాలి గ్రామంలో మిరాకిల్ మినిస్ట్రీస్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత పాస్టర్ పి.ప్రవీణ్ పాల్ ఆఫ్రికా ఖండంలో నాలుగు దేశాలు సువార్త చేసి వచ్చిన ఆయనను ఏలేశ్వరం మండలం పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు శుక్రవారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు కుంపట్ల పాల్ ప్రసాద్,గౌరవ అధ్యక్షుడు జాన్ విల్సన్ బాబు, ఫౌండర్ ఎస్.ఎలైజా,వైస్ ప్రెసిడెంట్ పి ప్రకాష్ పాల్,సెక్రటరీ ఏబీవీ ప్రసాద్, నిల్సన్ బాబు,సామ్యూల్,కుమార్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం తోనే ఆరోగ్యం సాధ్యం -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి:

ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉల్లాసమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలోని శ్రీ రామచంద్ర మిషన్ %-% హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ నందు ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మడివి పుల్లారావు, బద్దె ముత్యాలరావు, రావుల నాని తదితరులు హాజరై పాల్గొన్నారు.

# చుక్క డేవిడ్ అస్తమయం...



చిలకలూరిపేట అక్షర విజేత

మార్కెట్ యార్డ్ రిటైర్డ్ ఉద్యోగి, మర్రి రాజశేఖర్ అభిమాని చుక్కా డేవిడ్ నిన్న మధ్యాహ్నం వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ తో ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంట వరకు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్లి వారి పార్థివ దేహాన్ని చూసి చలించిపోయి కుటుంబ సభ్యులతో తమ అనుబంధాన్ని పంచుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ...వీరి అంత్యక్రియలు రేపు ఉదయం 10 గంటలకు తూర్పు మాలపల్లి లోని వారి స్వగృహం వద్ద నుండి ప్రారంభమవుతాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ పురస్కారం..

**-రాష్ట్ర పారిశ్రామిక రంగానికే మణిహారం: ప్రత్తిపాటి**

**- అబ్దుల్ కలాం .. చంద్రబాబును ఉద్దేశించి అన్నమాట ఎప్పటికీ నిజమవుతూనే ఉంటుంది.**

**-ప్రధాని మోదీ ప్రశంస.. చంద్రబాబు వినూత్న ఆలోచనలు, కార్యదక్షతకు నిదర్శనం**

**- అవరోధాలు, సంక్షోభాలు, సవాళ్లను ఎదిరించి ముందుకు సాగడమే చంద్రబాబు బలం**



చిలకలూరిపేట అక్షర విజేత

"ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి 'విజన్ కలిగిన నాయకుడు' అన్న మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం వ్యాఖ్యలు ఎప్పటికీ నిజమవుతూనే ఉంటాయని, ఎన్నో ప్రశంసలు, పురస్కారాలకు ప్రామాణికం అవుతుందని ఎవరూ ఊహించి ఉందరు. హైదరాబాద్ ను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దే క్రమంలో చంద్రబాబు ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నారు. కానీ ఎక్కడా ఆయన తన ఆత్మస్థైర్యం కోల్పోలేదు. అనుకున్నది సాధించారు. ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సంక్షోబాలు ఎదురైనా మొక్కవోని సంకల్పంతో లక్ష్యసాధన దిశగా సాగడమే ఆయన బలం. సాంకేతికత ఆధారిత పాలనను దేశానికి పరిచయం చేసిన మార్గదర్శకుడికి నేడు ప్రముఖ దినపత్రిక ది ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన ప్రతిష్టాత్మక పురస్కారం .. ఆయన పనితీరును మరోమారు దేశం గుర్తించేలా చేసింది.

దార్శనిక నేతకు లభించిన బిజినెస్ రిఫార్మర్ పురస్కారం.. రాష్ట్ర పారిశ్రామిక రంగానికే మణిహారంగా భావించాలి. ప్రణాళికాబద్ధమైన ఆయన పనితీరు. దూరదృష్టితో కూడిన ఆలోచనలు, సుస్థిర అభివృద్ధికి సోపానాలుగా నిలుస్తాయనేది కాదనలేని నిజం. తెలుగు ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకం.. విశ్వాసం ఎప్పుడూ వమ్ముకాలేదు. రాష్ట్ర విభజన సమయంలో దిక్కుతోచని స్థితిలో చీకట్లపాలైన ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కు ఆయనే వెలుగు చుక్కానిలా మారారు. రాష్ట్ర దశ, దిశను మార్చే సమర్థుడి ప్రజల హృదయాల్లో నిలిచారు. అలానే గత పాలకుల విధ్వంసం, వినాశనంతో పతనావస్థకు చేరిన ఏపీని కేవలం ఏడాదిన్నరలోనే గట్టెక్కించాడు. అవినీతితో కుళ్లిపోయిన అన్ని వ్యవస్థల్ని అద్భుతంగా గాడిన పెట్టారు. ఇలా ప్రతిసారి రాజకీయ విమర్శకులు, గిట్టనివారి ఊహకు అందనివిధంగా ఎదిగి చూపించడం చంద్రబాబుకే సాధ్యమైంది. ప్రధాని మోదీ తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అభివృద్ధిలో చంద్రబాబును రోల్ మోడల్ గా తీసుకున్నానని చెప్పడం తెలుగుజాతి అభిమాన నాయకుడి వినూత్న ఆలోచనలకు, కార్యదక్షతకు నిదర్శనం" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"



చిలకలూరిపేట అక్షర విజేత

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి14 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన కల్వెట్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కో-క్లస్టర్ సయ్యద్ వహబ్,14వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్మీ బాజీ,బారి,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, దాసరి కార్పొరేషన్ మెంబెర్ బ్రహ్మం, వేటపాలెం సుభాని, పసుపులేటి రమేష్, పట్టణ కార్యదర్శి శిఖ నాగరాజు, అజహారుద్దీన్,పిల్లి లెనిన్,షబ్బీర్,

గోల్డ్ సుభాని, శ్రీకాంత్,మద్దిబోయిన శేఖర్, సుభాని తదితరులు పాల్గొన్నారు

# ఆదోని జిల్లా సాధన కై ఎమ్మిగనూరు శివ సర్కిల్ రాష్ట్ర రహదారిని దిబ్బంధం చేసిన విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులు

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలో శివ సర్కిల్ రాష్ట్ర రహదారి ఆదోని జిల్లా సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో అరగంటసేపు రహదారిని నిర్బంధం చేసిన విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులు కావున భారీ ఎత్తు నా నిలిచి పోయిన వాహనాలు ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు గణేష్, సత్యన్న రాజు సత్యనారాయణ రెడ్డి ఆఫ్రిది కృష్ణ మహేంద్ర కాజా ఉదయ్ శేఖర్ నల్లారెడ్డి రఘునాథ్ రవి సురేంద్ర శేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని ప్రాంతంలో వలసలు నివారించాలన్న త్రాగునీరు సాగునీరు అందాలన్నా ఉపాధి కావాలన్నా ప్రాణాలు నిలవాలన్నా ఆదోనిని జిల్లా చేయాలని అదేవిధంగా దేశంలోనే అక్షరాస్యత



లో వెనకబడినటువంటి ప్రాంతం ఆదోని డివిజన్ ఆదోని జిల్లా చేసారంటే ఈ ప్రాంతానికి సంబంధించినటువంటి ఐదు నియోజకవర్గాలు ఎమ్మిగనూరు మంత్రాలయము పత్తికొండ ఆలూరు నియోజకవర్గాలు అభివృద్ధి కావడానికి దోహదపడుతుందని పరిశ్రమలు రావడానికి వీలవుతుందని అదేవిధంగా 63 శాఖలకు సంబంధించినటువంటి కార్యాలయాలు కూడా ఈ



ప్రాంత నియోజకవర్గ మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా ఆదోని జిల్లా అయిందంటే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది నాణ్యమైన విద్య వైద్యం కూడా అందుతాయని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు మహబూబ్ వీరేష్



## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులును శ్రీ స్వామీజీని కలసిన కూటమి నాయకుడు

-టీడిపి జిల్లాధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి బిజెపి నాయకులు గురురాజు దేశాయ్



అక్షర విజేత మంత్రాలయం

శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులును శ్రీ శుభుదేంద్ర తీర్థుల స్వామి వారిని కలిసిన కూటమి ప్రభుత్వం నాయకులుఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీ తిక్కారెడ్డి. మరియు బిజెపి నాయకులు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప్ అభియన్ జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం ప్రొగ్రాము ఇంచార్జి గురురాజ్ దేశాయ్ మట్లాడుచూ అదోని జిల్లా ఏర్పాటుకై అన్ని వర్గాలవారు కృషి చేస్తున్నారు కాబట్టి మీ వంతు సహాయసహకారం కావాలని స్వామిజి వారిని కోరారు. స్వాములవారు స్పందిస్తూ మన ప్రాంతీయ వాసుల అభివృద్ది కొరకు అదోని జిల్లా యేర్పాటుకై శ్రీ రాఘవేంద్ర స్వాములవారి ఆసీస్సులు తప్పకుండా ఉంటాయని అన్నారు. అలాగే తొందరలొనే అదోని జిల్లా ఏర్పాటుపై కేంద్ర మంత్రులతో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి నాయకులు శ్రీ పన్నగ వెంకటేశ్ స్వామి , విజయ్ మరియు నందవరం మాజీ సర్పంచి ఎల్ఎల్ సి చైర్మన్ రామన్నగౌడ్ కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## యుఐపిఎం వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో దక్షిణాఫ్రికాలో ప్రతిభ కనబరిచిన దండు వెంకటేష్....



పత్తికొండ

తుగ్గలి:దక్షిణాఫ్రికాలో డిసెంబర్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగిన యుఐపిఎం ప్రపంచ స్థాయి సిమ్మింగ్ రన్నింగ్ పోటీలలో భారతదేశం తరపున దండు వెంకటేష్ పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు.తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేష్ డిసెంబర్ 2025 దక్షిణాఫ్రికాలో జరిగిన యుఐపిఎం వరల్డ్ ఛాంపియన్షిప్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి ఈ పోటీలలో పాల్గొని మిక్స్ డే రిలే?కాంస్య పథకం జూనియర్ మెన్ బైథిల్ రజత పతకం సాధించారు. దీంతో శుక్రవారం గ్రామానికి చేరుకున్న దండు వెంకటేష్ కు గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మైనార్టీ విభాగపు టిడిపి జిల్లా నాయకులు మా భాష, ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీరాములు, స్థానిక టిడిపి నాయకులు రామయ్య, అక్బర్ బాషా, కోటేష్ గౌడు తదితరులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన దండు వెంకటేష్ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి దక్షిణాఫ్రికాలో జరిగిన సిమ్మింగ్, రన్నింగ్ ,పోటీలలో పాల్గొని వివిధ పథకాలు సాధించడం తమ గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు వచ్చాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలలో దండు వెంకటేష్ విజయం సాధించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా దండు వెంకటేష్ మాట్లాడుతూ ఇంకా భవిష్యత్తులో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్స్ క్రీడలలో పాల్గొనాలనే లక్ష్యంతో ముందుకెళ్తానని తెలిపారు



## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

-చ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి

డిసెంబర్ 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో దినం సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బరింకలపాడు, జీలుగుమిల్లి మండలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో దినానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,

పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని సూచించారు.

ప్రతి చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు,ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గ్రామ అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమని అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజవర్గంలోని పెంటపాడు మండలం కే పెంటపాడు లో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వెలుగులు నింపేందుకు డబల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో గ్రామ స్వరాజ్యానికి ముందుకు సాగుతున్నామన్నారు. వీరికి అండగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిలిచారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో త్రీఫేస్ విద్యుత్తును అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు. గత వైసిపి పాలనలో ఒక పూట విద్యుత్తు కూడా ప్రజలు నోచుకోలేదని నేడు కూటమి యువతరంలో 24 గంటలు విద్యుత్తు సరఫరా అవుతుంది అన్నారు. దొంగ సంతకాలతో కూడి సంతకాలు చేశామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తోందని ఆయన విమర్శించారు. వారు చేసిన అవినీతికి గల జీవన్ విషయం పనులు సాక్షాలుగా నిలిచాయి అన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, ట్రైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి , జనసేన పార్టీ పెంటపాడు అధ్యక్షుడు పుల్ల బాబి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పాలూరి వెంకటేశ్వరరావు, తోటరాజ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్యం -మహిళా శక్తి

### గ్రామీణ భవిష్యత్తు అంగన్వాడీలతో కలిసి అడుగులు

### అంగన్వాడి టీచర్లకు మొబైల్ పంపిణీ చేస్తున్న మంత్రాలయం

### టిడిపి ఇన్ఛార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి



అక్షర విజేత మంత్రాలయం

మాన్య శ్రీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్లకు మొబైల్ పంపిణీ %-% ప్రజా సంక్షేమంలో మరో కీలక అడుగు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిడిజిటల్ సేవల దిశగా ముందడుగు వేసిన కూటమి ప్రభుత్వం..

ఈ సందర్భంగా అంగన్వాడీల్లో ఎదురవుతున్న సమస్యలు, పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారం నాణ్యత, అంగన్వాడీ సెంటర్లు లేని ప్రాంతాల్లో కొత్త సెంటర్ల శాంక్షన్ అంశాలపై అంగన్వాడీ టీచర్లతో ప్రత్యక్షంగా సమావేశం నిర్వహించారు.ప్రజలతో మాట్లాడే నాయకత్వం కాదు, ప్రజల సమస్యలను విని, పరిష్కారానికి చర్యలు తీసుకునే నాయకత్వం

అనే విషయాన్ని మరోసారి నిరూపించారు. పిల్లల భవిష్యత్తు %-% మహిళా సంక్షేమం %-% గ్రామీణ అభివృద్ధిఇవే టిడిపి లక్ష్యాలు అని స్పష్టమైన సందేశం ఇచ్చారు.అంగన్వాడీ టీచర్ల సమక్షంలో నిర్వహించిన ఈ మీటింగ్

నియోజకవర్గంలో సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలిచింది...ఈ కార్యక్రమం లో నియోజకవర్గం సీడీపీఓ రాజేశ్వరి ,సూపర్వైజర్లు వీరగోవిందమ్మా, భాగ్యలక్ష్మి,కథ్యాయని మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు..

## ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి



ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉల్లాసమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలోని శ్రీ రామచంద్ర మిషన్ %-% హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ నందు ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మడివి పుల్లారావు, బద్దె ముత్యాలరావు, రావుల నాని తదితరులు హాజరై పాల్గొన్నారు

# పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీ

ప్యాపిలి(అక్షర విజేత):



పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్యాధికారి డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన బూత్‌లలో అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లల వరకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

"నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" అనే నినాదంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాఘవేంద్ర గౌడు, పర్యవేక్షకులు సరోజ, మల్లికార్జున, అబ్దుల్లా, ఏఎన్ఎంలు శోభ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా జలజీవన్ మిషన్ పథకం రూపొందించారని,ఈ పథకం ద్వారా కె. పెంటపాడు లో రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తి చేస్తామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోలిసెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజక వర్గం, పెంటపాడు మండలం కే. పెంటపాడులో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సి సి డ్రెయిన్ లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నియమావళి ప్రకారం గడువు పూర్తయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మరో రెండేళ్లు గడువు పెంచారన్నారు. పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా స్థానికులు శ్రద్ధ వహించాలని కోరారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, జనసేన పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్ల బాబి, తోటరాజ పాల్గొన్నారు.